ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శనివారం 23 జూన్ 2018

ఆంధ్రజ్యోతి Sat, 23 June 2018
epaper.andhrajyothy.com/c/29760718

# ఐఎస్‌టీలో ఏడు విభాగాలలో

# పీజీ కోర్సులు

» ఐఎస్‌టీ విభాగ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం




జేఎన్టీయూకేలోని ఐఎస్‌టీ భవనం

జే ఎన్టీ యుూకే, జూన్ 22: కాకినాడ జేఎన్టీయూకేలోని ఐఎస్‌టీ(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) ఆధ్వర్యంలో ఏడు విభాగాలలో ఎంటెక్ పీజీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఐఎస్‌టీ విభాగ ఇన్‌చార్జి డైరెక్టర్, జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం తెలిపారు. స్కూల్ ఆఫ్ స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ, స్కూల్ ఆఫ్ నానోటెక్నాలజీ, స్కూల్ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ అండ్ రీసెర్చ్, స్కూల్‌ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగాల ద్వారా ఎంటెక్ కోర్సులను, ఎం ఫార్మసీ కోర్సులను నిర్వహిస్తున్నారు. ఈ విభాగాన్ని వర్సిటీ రిజిస్ట్రార్, డైరెక్టర్ పర్యవేక్షిస్తూ ఉంటారు.



ఐఎస్‌టీ విభాగ ఇన్‌చార్జి డైరెక్టర్ జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం

- ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సులలో ఒక్కో కోర్సులోను 25 సీట్లు అందుబాటులో ఉంటాయి. వాటిలో 9 సీట్లను గేట్ ద్వారా, 9 సీట్లను ఏపీపీజీ ఈసెట్ ద్వారా, మిగిలిన 7 సీట్లను స్పాన్సర్డ్ లేదా సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలోను భర్తీ చేస్తారు.
- బీటెక్ పాసై గేట్, ఏపీజీ ప్యాట్, ఏపీపీజీ ఈసెట్‌లో అర్హత పొందిన విద్యార్థులు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.
- ఈ కోర్సులన్నీ రెగ్యులర్ ఇంజనీరింగ్ కోర్సులు కాదు. అడ్వాన్స్‌డ్ ఇంటర్ డిసిప్లనరీ కోర్సులు మాత్రమే.
- స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఎంటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు జీఐఎస్(జాగ్రఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్), జియో ట్యాగింగ్, అసెట్ మ్యాపింగ్‌లలో ఉద్యోగాలు లభిస్తాయి. అదే విధంగా జేఆర్ఎఫ్, ఎన్‌ఆర్ఎస్సీ, సీఆర్‌డీఏ వంటి సంస్థలలో పరిశోధనా రంగంలోను శాస్త్రవేత్తలుగా రాణించవచ్చు. అంతేకాకుండా ఎన్‌ఆర్ఎం, విపత్తు నివారణ, టౌన్ ప్లానింగ్, టెలీ కమ్యునికేషన్స్, రిమోట్ సెన్సింగ్ వంటి రంగాలలో పరిశోధన అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధ్యాపకుడు గోపీకృష్ణ కశ్యప్ తెలిపారు.
- స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సులు చేస్తున్న, చేయబోయే విద్యార్థులు సబ్జెక్టుకు సంబంధించిన బేసిక్స్‌ను బాగా నేర్చుకోవాలి. అంతే కాకుండా కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజస్‌పై పట్టు సాధించాలి.



స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధ్యాపకుడు ప్రొఫెసర్ వి.గోపీకృష్ణకశ్యప్